

**కనికరమాత కరుణ కోసం..!**
మండలంలోని కొండడాబాలు వద్ద ఉన్న వ్యాకులమాత యాత్ర మహోత్సవం ఆదివారం భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. - 8లో



**టార్గెట్ శతశాతం**
కేజీబీవీల్లో పదో తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షల్లో విద్యార్థినులు ఉత్తమఫలితాలు సాధించే దిశగా విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. - 8లో



**బె'ధర'గొడుతున్న నాటుకోడి**
సాధారణంగా దసరా, సంక్రాంతి పండగకు నాటు కోడి ధర పెరుగుతుంటుంది. ఈ ఏడాది సంక్రాంతికి నెలరోజులు ముందు నుంచే దాని ధర పెరుగుతూ వస్తుంది. - 8లో

## న్యూస్‌రీల్

### పోలమాంబ దర్శనానికి పోటెత్తిన భక్తులు



పూజలందుకుంటున్న పోలమాంబ అమ్మవారు

మక్కువ: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు శంబర పోలమాంబ అమ్మవారి దర్శనానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. అమ్మ దర్శనానికి అనువైన రోజు కావడంతో పాటు, సెలవు దినం కావడంతో తెల్లవారుజాము నుంచి శంబర గ్రామానికి భక్తులు తరలివచ్చారు. చదురుగుడిలో కొలువైన పోలమాంబ అమ్మవారిని వందలాది మంది భక్తులు దర్శించుకున్నారు. గోముఖి ఆవలి ఒడ్డున ఉన్న వనంగుడిలోని పోలమాంబ మేనత్త పెదపోలమాంబ అమ్మవారిని భక్తులు దర్శించుకొని, వేప చెట్టుకు పూజలు చేశారు. మొక్కుబడులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఈఓ వి.వి. సూర్యనారాయణ, దేవదాయ శాఖ సిబ్బంది మురళి తదితరులు చర్యలు చేపట్టారు.

### బాసంగి పరిసరాల్లో గజరాజులు

జియ్యమ్మవలస: మండలంలోని బాసంగి, గదబవలస, వెంకటరాజపురం పరిసర ప్రాంతాలలో ఆదివారం సాయంత్రం గజరాజులు సంచరిస్తూ కనిపించాయి. పామాయిల్, అరటి, వరి పంటలు ఏనుగుల సంచారంతో దెబ్బతింటున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటవీ సిబ్బంది వాటి కదలికలను చూసి రైతులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు. రాత్రి సమయాలలో గ్రామంలోకి చొచ్చుకువచ్చే అవకాశం ఉందని గ్రామస్తులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

### జమ్ము స్కూల్‌ను సందర్శించిన పాఠశాల విద్య కమిషనర్



పారిశుధ్య పద్ధతులను తెలుసుకుంటున్న పాఠశాల విద్య కమిషనర్ సురేష్‌కుమార్

విజయనగరం అర్బన్: జిల్లాలోని విజయనగరం మండలం జమ్ము ప్రాథమిక స్కూల్‌ని పాఠశాల విద్య కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్ ఆదివారం సందర్శించారు. జిల్లా పర్యటనలో భాగంగా పట్టణానికి వచ్చిన ఆయన గతంలో జాతీయ స్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కారం వచ్చిన జమ్ము ప్రాథమిక స్కూల్ పరిసరాలను పరిశీలించారు. పురస్కారం లభించడానికి కారణమైన పారిశుధ్య నిర్వాహణ పద్ధతులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్మోహనరావును అడిగి తెలుసుకున్నారు. అనంతరం హెచ్‌ఎంను సత్కరించారు. ఆయన వెంట డీఈఓ బి.లింగేశ్వరరెడ్డి, ఎంఈఓలు రాజు, సత్యవతి తదితరులు ఉన్నారు.

### పక్కా ప్రణాళికతో చదువుకోవాలి

- జిల్లా బీసీ సంక్షేమాధికారి సందీప్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా బీసీ సంక్షేమాధికారి సందీప్‌కుమార్

విజయనగరం ఫూల్‌బాగ్: విద్యార్థులు పక్కా ప్రణాళికతో చదువుకుని మంచి మార్కులు సాధించాలని జిల్లా బీసీ సంక్షేమశాఖాధికారి కె.సందీప్‌కుమార్ అన్నారు. అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్(అర్బన్) వి.రాజులమ్మ ఆధ్వర్యంలో స్థానిక కస్పా హైస్కూల్‌లో బీసీ సంక్షేమ శాఖ వసతిగృహాల పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ, అవగాహన సదస్సు ఆదివారం నిర్వహించారు. శతశాతం ఉత్తీర్ణత సాధించటానికి కావాల్సిన మార్గదర్శకాలను వివిధ పాఠశాలల నుంచి విద్యా విషయక నిపుణులచే బోధించారు. కార్యక్రమంలో వార్డెన్లు డి.జానకీరావు, ఎండ అప్పన్న, బి.అప్పలకొండ, జి.శ్రీదేవి, సిహెచ్‌వి.రమణి, జగదాంబ, టివి.రమణ, పి.కన్నంనాయుడు, ఆర్.సత్యనారాయణ, నిపుణులు ఎం.ప్రసాద్, టి.భారతి, ఎం.హేమామాలిని, రాజు, ఎ.రామప్రసాద్, జి.న్యాసినాయుడు, ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# నవరత్న వికాసం

సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా జగనన్న పాలన సాగుతోంది. అభివృద్ధి అడుగులు కూడా జోరుగానే పడుతున్నాయి. గత టీడీపీ పాలనకు పూర్తి భిన్నంగా ప్రభుత్వ పథకాలు సంక్షేమ లబ్ధిదారులకు నేరుగా చేరుతున్నాయి. ఫలాలు వారి ఖాతాల్లోనే నేరుగా జమవుతున్నాయి. ఫలితంగా ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారు.

- ప్రగతి పవనాలు
- జగనన్న పాలనలో క్యాలెండర్ ప్రకారం పథకాల అమలు
- అన్ని వర్గాల ప్రజలకు మేలు
- సంక్షేమం – అభివృద్ధికి పెద్దపీట
- జిల్లాలో 540 పాఠశాలలకు నాడు – నేడు పథకం కింద రూ.144.78 కోట్లు
- అవ్వాతాతలకు పింఛన్ కానుక కింద 1.46 లక్షల మంది లబ్ధిదారులకు రూ.43.16కోట్లు
- జిల్లాలో 24,743 మందికి సొంతింటి కల సాకారం




లబ్ధిదారులకు ఆసరా చెక్కును అందజేస్తున్న జిల్లా అధికారులు (ఫైల్)




పార్వతీపురం టౌన్: టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ సభ్యులకు మాత్రమే మేలు జరిగింది. చంద్రబాబు అధికారంలో ఉండగా చెప్పేదొకటి.. చేసేదొకటి అన్న చందంగా పాలన ఉండేది. వృద్ధులకు పింఛన్లు కావాలంటే జన్మభూమి కమిటీలకు ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితి. గృహ నిర్మాణ రుణాలు కావాలన్నా జన్మభూమి కమిటీ సభ్యుల సిఫారసులు ఉంటూ, ముడుపులు చెల్లిస్తే ఆ పార్టీ అనుచరులకు మాత్రమ పనులు జరిగేవి. ఆ పరిస్థితికి తెరపడింది. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత పరిస్థితి పూర్తిగా మారింది. రాష్ట్రంలో నవరత్న వికాసం పూర్తి స్థాయిలో కనిపిస్తుంది. వంద శాతం హామీలు అమలు చేసేందుకు కృషి చేస్తూ అన్ని వర్గాల ప్రేమాభిమానాలను అందుకుంటుంది. కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నప్పటికీ ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేసినా దాఖలాలు లేవు. ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలు, మరోవైపు అభివృద్ధి పనుల నిర్వహణను ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టడంతో ప్రజల మన్ననలను మరింత పొందుతూ పాలనలో మంచి పేరు సంపాదిస్తోంది.

### సంక్షేమ వికాసం

- వైఎస్సార్ పెన్షన్ కానుక పథకం కింద మొత్తం 1,46,483 లబ్ధిదారులకు రూ.43.16 కోట్లను ప్రతి నెలా ఒకటవ తేదీన వలంటీర్లు ఇళ్లకు వెళ్లి అందజేస్తున్నారు.
- వైఎస్సార్ బీమా కింద జిల్లా 268 లబ్ధిదారుల కుటుంబాలకు రూ.2.73 కోట్లు అందజేశారు.
- వైఎస్సార్ చేయూత కింద మొత్తం 75,290 మంది లబ్ధిదారులకు రూ.141.16 కోట్లు, పట్టణ ప్రాంతాల్లో 6595 మంది లబ్ధిదారులు రూ.12.36 కోట్లతో లబ్ధి పొందారు.
- బ్యాంక్ లింకేజీ మొత్తం 7,766 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.328.83 కోట్లు, గ్రామీణ పట్టణాలలో 1385 స్వయం సహాయక సంఘాలు రూ.97.20 కోట్ల లబ్ధి పొందాయి.
- వైఎస్సార్ ఆసరా మొత్తం 14,383 స్వయం సహాయక సంఘాలకు రూ.15.46 కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో, రూ.78.73 కోట్లతో పట్టణాల్లో 2263 స్వయం సహాయక సంఘాలు లబ్ధి పొందాయి.

### ప్రజారోగ్యానికి పెద్దపీట



పార్వతీపురంలో పూర్తయిన ఆస్పత్రి

- జిల్లాలోని 37 పీహెచ్‌సీలకు పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించడమే కాకుండా ప్రతీ పీహెచ్‌సీకి ఇద్దరు వైద్యాధికారులు, స్టాఫ్‌నర్సు, ఫార్మసిస్టు, ల్యాబ్‌టెక్నీషియన్లను అందుబాటులో ఉంచారు.
- జిల్లాకు పార్వతీపురం, సీతంపేటలో గిరిజన ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రూ. 50కోట్ల చొప్పున రెండు మల్టీస్పెషాల్టీ ఆస్పత్రుల నిర్మాణ పనులను చేపట్టారు.
- పార్వతీపురం జిల్లా కేంద్రంలో రూ.600కోట్లతో బోధనాస్పత్రికి నిధులు మంజూరు చేశారు.
- పార్వతీపురం జిల్లా ఆస్పత్రిలో 100 పడకల నుంచి 150 పడకల సామర్థ్యాన్ని పెంచేందుకు రూ.21.15 కోట్లను మంజూరు చేశారు.
- సాలూరు, కురుపాం, భద్రగిరి సీహెచ్‌సీలను 30 పడకల సంఖ్య పెంచుతూ రూ.28.95 కోట్లను నిధులను మంజూరు చేశారు.

- జగనన్న తోడు కింద మొత్తం 16,123 లబ్ధిదారులకు రూ.16.12 కోట్లు, పట్టణాలలో 2160 లబ్ధిదారులకు రూ.2.16 కోట్ల లబ్ధి కలిగింది.



నాడు-నేడులో పూర్తయిన జియమ్మవలస పాఠశాల

### విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులు

- మనబడి నాడు – నేడు ఫేజ్–1, ఫేజ్–2 అభివృద్ధి పనుల్లో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లాలో 540 పాఠశాలల్లో 814 పనులకు రూ.1.44.78 కోట్లను ఖర్చు చేసింది. అందులో 41.6కోట్ల పనులను పూర్తి చేశారు.
- జగనన్న గోరుముద్ద కార్యక్రమాన్ని 1582 పాఠశాలల్లో పోషకాలతో కూడిన ఆహారాన్ని వారం రోజుల పాటు మెనూ అమలు చేసి రాగి జావతో కూడిన ఆహారాన్ని 71,280 మంది విద్యార్థులకు అందజేస్తున్నారు.
- ఆర్థిక ఇబ్బందులు కారణంగా ఏ విద్యార్థి విద్యకు దూరం కాకూడదన్న విషయంతో అమ్మ ఒడి పథకాన్ని ప్రవేశపెట్టి 2021 – 22 విద్యా సంవత్సరానికి సంబంధించి 86,490 మంది తల్లుల ఖాతాల్లో నేరుగా రూ.129.61కోట్లను జమ చేశారు.
- జగనన్న విద్యా కానుక పథకం కింద 97,474మంది విద్యార్థులకు జగనన్న విద్యాకిట్లను అందజేసేందుకు జిల్లాకు రూ.29.69కోట్లను ఖర్చు చేశారు.
- కార్పొరేట్ తరహా విద్యను అందించేందుకు జిల్లాలో 9,775 మంది విద్యార్థులకు, 1878మంది ఉపాధ్యాయులకు బైజ్యూస్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకొని రూ.37.39 కోట్లను వెచ్చించి విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేశారు.



కొమరాడ మండలంలో పూర్తయిన రహదారి నిర్మాణం

- వైఎస్సార్ కాపు నేస్తం పథకం కింద 1514 మంది లబ్ధిదారులకు రూ.2.27 కోట్ల లబ్ధి
- వైఎస్సార్ వాహన మిత్ర పథకం కింద 4371 మంది ఆటోవాలాలకు రూ.4.37కోట్ల లబ్ధి

### అభివృద్ధే లక్ష్యంగా..

- జిల్లాలోని తాగునీటి సమస్యను అరికట్టేందుకు 2,959 తాగునీటి కుళాయి పనులను మంజూరు చేసి తొలి విడతలో 42 వేల గృహాలకు తాగునీటిని అందిస్తున్నారు. అందుకుగాను రూ. 503 కోట్లను వెచ్చించి తాగునీటి సరఫరా చేస్తున్నారు.
- సొంతింటి కళను నెరవేర్చేందుకు జిల్లాలో 24,743 మందికి ఇళ్లపట్టాలు అందజేసి అందులో 9226మంది గృహ ప్రవేశాలు చేశారు. జిల్లాలోని రహదారుల నిర్మాణం చేపట్టి సాలూరు, కురుపాం, పార్వతీపురం, పాలకొండ నియోజకవర్గాల పరిధిలో రోడ్ల అభివృద్ధికి రూ.61.04కోట్లను ఖర్చు చేశారు.
- జిల్లాలోని 312 గ్రామ సచివాలయాలు, 302 ఆర్‌బీకేలు, 197వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, 29 బల్క్ మిల్క్ యూనిట్లు, 85డిజిటల్ లైబ్రరీల నిర్మాణానికి ప్రభుత్వం రూ.248.9కోట్లు విడుదల చేసింది. ఇందులో 60శాతం పనులు ఇప్పటికే పూర్తయ్యాయి.

### అన్ని రంగాల్లో అభివృద్ధే లక్ష్యం



జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నాం. సహజ వనరులకు పార్వతీపురం మన్యం పెట్టింది పేరు. జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందేలా ప్రణాళికలను రూపొందిస్తున్నాం. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలందరికి చేరేలా అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలను నిర్వహిస్తున్నాం. ప్రజల సమస్యల పరిష్కారానికి మండల కేంద్రాల్లోను, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతీ సోమవారం అర్జీలను స్వీకరిస్తున్నాం. పర్యాటక ప్రాంత అభివృద్ధిలో భాగంగా గిరిజన గ్రామాల్లో రీసార్ట్ నిర్మాణానికి చర్యలు చేపట్టాం

– నిషాంత్‌కుమార్, కలెక్టర్, పార్వతీపురం మన్యం

## జగనన్న పాలనలో...
# కొండకోనల్లో అభివృద్ధి వెలుగులు



సభలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర

- గిరిజన ద్రోహి చంద్రబాబు
- సంక్షేమం, అభివృద్ధి కోసం సీఎం జగన్‌ను మళ్లీ ఆశీర్వదించండి
- ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర

పాచిపెంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గిరిజన కొండకోనల్లో సంక్షేమం, అభివృద్ధి వెలుగులు విరజిమ్ముతున్నాయని ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. మండలంలో 4 కోట్ల 96 లక్షల రుపాయిలతో మంజూరైన జాతీయ రహదారి 26 నుంచి కరాడవలస వరకు బీటీ రోడ్డు ప్రారంభోత్సవం, ఆజూరు నుంచి పందిరిమామిడివలస వరకు సుమారు రూ.2.44 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డుకు ప్రారంభోత్సవం, ఆజూరు జంక్షన్ నుంచి కంకనాపల్లి వరకు సుమారు రూ.1.70 కోట్లతో మంజూరైన బీటీ రోడ్డు నిర్మాణానికి ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. అంతకు ముందు తమ ప్రియతమ నాయకుడు రాజన్నదొరకు స్థానికులు ఘనస్వాగతం పలికి, సన్మానించారు. ఈ సందర్భంగా ఆజూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014 ఎన్నికల్లో టీడీపీ నాయకులు ఇక్కడకు వచ్చి ఈ రోడ్లు నిర్మాణాలు చేస్తామని హామి ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కొబ్బరికాయలు కొట్టి పనులు చేపట్టకుండా గిరిజనులను మోసం చేశారని విరుచుకుపడ్డారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు గిరిజన ప్రాంతాల్లో చేసిన అభివృద్ధేంటని ప్రశ్నించారు. నాడు గిరిజనుల అభివృద్ధిని కనీసం పట్టించుకోని చంద్రబాబునాయుడు నేడు సిగ్గులేకుండా గిరిజనుల కోసం మాట్లాడుతున్నారని విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గిరిజన ప్రాంతాల్లో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో జరుగుతున్నాయన్నారు. కరడావలసలో రేషన్ డిపో ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. అర్హతే ప్రామాణికంగా వివిధ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా గిరిజనుల బ్యాంక్ ఖాతాల్లో వైఎస్సార్‌సీపీ పాలనలో నగదు జమ చేస్తున్నారని, కోట్లాది రుపాయిలతో గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, బ్రిడ్జిలు తదితర అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. గిరిజనులకు అండగా నిలిచి, గిరిజనాభివృద్ధికి కృషి చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఎంపీపీ బడ్నాన ప్రమీల, జెడ్పీ వైస్‌చైర్మన్ కొత్రజన్ని సింహాచలం, వైస్ ఎంపీపీలు మీసాల నారాయణ, కొరిపల్లి రవీంద్రనాథ్, సాలూరు వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్, పాచిపెంట, సాలూరు వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షులు గొట్టాపు ముత్యాలునాయుడు, సువ్వాడ భరత్‌శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పాచిపెంట వీరంనాయుడు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు డోల బాబ్జి, దండి శ్రీనివాసరావు, జేసీఎస్ కన్వీనర్ టి.గౌరీశ్వరరావు, ప్రజాప్రతినిధులు, నాయకులు సింహాచలం, అప్పలనాయుడు, లచ్చయ్య, సీతయ్య, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

### ఏపీటీఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం

విజయనగరం అర్బన్: ఏపీటీఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక స్థానిక జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. సభ్యులు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ అధ్యక్షుడుగా షేక్ బుకారీ బాబు, ప్రధాన కార్యదర్శిగా పాలతేరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మురపాక వెంకటరమణ, లంక రామకృష్ణ, జీవీవీప్రసాద్, జి.రాజేశ్వరి, కార్యదర్శులుగా యలకల భాస్కరరావు, నల్ల రవికుమార్, యందవ శీతం నాయుడు, పీవీ ప్రసాద్, కె.సింహాచలం ఎన్నికయ్యారు. రాష్ట్ర కౌన్సిలర్లుగా కర్రి రవి, ఎం.సత్యంనాయుడు, పి.శ్రీరాములునాయుడు, బొత్స పద్మావతి, గౌరవ అధ్యక్షుడు బంకురు జోగినాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ప్రకృతి సాగే.. బాగు...

మారిన మానవ జీవన శైలిలో ప్రకృతి సాగు పంటలు అవసరమవుతున్నాయి. ఎటువంటి రసాయన ఎరువులు లేకుండా సేంద్రియ పద్ధతిలో పంటలు సాగు చేస్తూ అధిక దిగుబడులను రాబట్టడంలో రైతులు సత్ఫలితాలు సాధిస్తున్నారు. దీంతో జిల్లాలో ఏటా ఈ పద్ధతిలో సాగు విస్తీర్ణం పెరుగుతోంది.

- వరి దిగుబడులు అధికం
- ప్రకృతి సాగులో ఎకరానికి 37 నుంచి 39 బస్తాల దిగుబడి
- సాధారణ సాగు పద్ధతిలో 24 నుంచి 26 బస్తాల దిగుబడి
- ప్రకృతి సాగులో ఖర్చు కూడా తక్కువే..
- ఖరీఫ్‌లో 25 వేల ఎకరాల్లో ప్రకృతి సాగు



గొర్లె సీతారామపురంలో ప్రకృతి సాగు పద్ధతిలో సాగు చేసిన వరి పంట

విజయనగరం ఫోర్ట్:

ప్రకృతి సాగు పద్ధతిలో వ్యవసాయం చేయడం వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయి. ఆరోగ్యకరమైన పంట రావడంతో పాటు దిగుబడి కూడా అధికంగా వస్తుంది. భూమి కూడా సారవంతం అవుతుంది. వరుసగా ప్రకృతి సాగు పద్ధతిలో వ్యవసాయం చేస్తే పంట దిగుబడి అధికంగా పెరుగుతుంది. ఈ పద్ధతిలో సాగు చేయడం వల్ల గణనీయమైన దిగుబడులు రావడంతో రైతులు ప్రకృతి సాగుపట్ల ఆసక్తి చూపుతున్నారు. పంటల సాగులో రసాయనిక ఎరువుల సాగు పెరిగిపోవడంతో పంటలు విషతుల్యం అవుతున్నాయి. వాటివల్ల జనం వింత రోగాల బారిన పడుతున్నారు.తక్కువ వయస్సులోనే బీపీ, షుగర్, గుండె జబ్బు లు బారిన పడుతున్నారు.

**ఎకరానికి 37 నుంచి 39 బస్తాల దిగుబడి**

ప్రకృతి సాగు పద్ధతిలో పండించిన వరి పంటకు గడిచిన ఖరీఫ్‌లో 37 నుంచి 39 బస్తాల దిగుబడి వచ్చింది. రసాయనిక ఎరువులతో పండించిన వరి పంటకు 24 నుంచి 26 బస్తాల దిగుబడి వచ్చింది. ప్రకృతి సాగులో 13 నుంచి 15 బస్తాల వరకు అధికంగా దిగుబడి వచ్చింది. ఈ పద్ధతిలో సాగు ఖర్చు కూడా తక్కువ. ప్రకృతి సాగు పద్ధతిలో వరుసగా నాలుగుసార్లు వరి పంట సాగు చేస్తే ఎకరానికి 39 బస్తాల దిగుబడి వచ్చింది. వరుసగా 3 ఏళ్లు సాగు చేస్తే 35 బస్తాల దిగుబడి వచ్చింది. రెండేళ్లు వరుసగా సాగు చేస్తే 26బస్తాల దిగుబడి వచ్చింది. మొదటి ఏడాది సాగు చేస్తే 25 బస్తాల దిగుబడి వచ్చింది.

**25 వేల ఎకరాల్లో వరి సాగు**

ఖరీఫ్ సీజన్‌లో 45వేల ఎకరాల్లో వరి, మొక్కజొన్న, కూరగాయలు పంటలు ప్రకృతి సాగు పద్ధతిలో సాగయ్యాయి. ఇందులో వరి పంట 25వేల ఎకరాల్లో సాగైంది. ప్రకృతి సాగు పద్ధతిలో సాగు చేయడం వల్ల ఆరోగ్యకర పంటలు వస్తాయి. రసాయనిక ఎరువులు లేకుండా పండించడం వల్ల ఆరోగ్యం సిద్ధిస్తుంది. మానవుని ఆహారంలో వరితో పాటు కూరగాయలు నిత్యం తింటారు. కూరగాయలు కూడా రసాయనిక ఎరువులు లేకుండా పండించడం వల్ల మానవుడు చాలా వరకు వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చు.

**ప్రకృతి సాగులో ముందుగా నవధాన్యాలను కలియదున్నాలి**

నవధాన్యాలైన మినుము, పెసలు, నువ్వులు, ఉలవలు, రాగి, బొబ్బర్లు, శనగలు, కంది, కట్టిజనుము ఒక్కొక్కటి కేజీ చొప్పున 9 కేజీలు, సుగంధ ద్రవ్యాలైన మెంతులు, ఆవాలు, ధనియాలు 100 గ్రాములు, కూరగాయలు, ఆకుకూర విత్తనాలైన తోటకూర, గోంగూర, ఆనప, బీర విత్తనాలు 100 గ్రాములు వరి పంట సాగు చేయడానికి 45 రోజులు ముందు పొలంలో చల్లాలి. ఇలా విత్తనాలు చల్లిన 45రోజుల తర్వాత పొలంలో కలియదున్ని అప్పుడు వరి పంటను సాగు చేయాలి.

**బహుళ ప్రయోజనం**

సుగంధ ద్రవ్యాలు, నవధాన్యాలు, కూరగాయ, ఆకు కూర విత్తనాలు సాగు చేయడం వల్ల భూమిలో సేంద్రియ కర్బనం పెరుగుతుంది. వర్షాభావ పరిస్థితుల్లో కూడా నీటిని తేమను నిలబెట్టుకుంటుంది. వానపాములు పెరుగుతాయి. వేరు వ్యవస్థ ధృడంగా ఉంటుంది. గింజ బరువు పెరుగుతుంది.

**సాగు ఖర్చు తగ్గుతుంది**

ప్రకృతి విధానంలో సాగు చేయడం వల్ల సాగు ఖర్చు తగ్గుతుంది. 10 టన్నుల పచ్చిరొట్ట ఎరువు వస్తుంది. కాబట్టి ఎరువుల వేయాల్సిన అవసరం ఉండదు. దీనివల్ల ఎకరానికి రూ.3వేల వరకు ఖర్చు తగ్గుతుంది. జీవామృతాన్ని ప్రతి 10 రోజులకు ఎకరానికి 200 లీటర్ల చొప్పున పిచికారీ చేయాలి.

### ప్రకృతి సాగును ప్రోత్సహిస్తున్నాం

ప్రకృతి సాగు చేసే రైతులను ప్రోత్సహిస్తున్నాం. ఏటా విస్తీర్ణం పెరుగుతుంది. ప్రస్తుత తరుణంలో ప్రకృతి పద్ధతిలో సాగు చేయడం చాలా ఉత్తమం. ఆరోగ్యకరమైన పంటలు వస్తాయి. ఈ ఏడాది దిగుబడి కూడా బాగా పెరిగింది.

– ఆనందరావు, ప్రకృతి వ్యవసాయ విభాగం మేనేజర్

### నాలుగేళ్లుగా ప్రకృతి సాగు



నాకు మూడు ఎకరాల పొలం ఉంది. నాలుగేళ్లుగా ప్రకృతి సాగు పద్ధతిలోనే వ్యవసాయం చేస్తున్నాను. ముందుగా నవధాన్యాలను సాగు చేసి వాటిని భూమిలో కలియదున్నిన తర్వాత వరి పంట సాగు చేశాను. ఈ ఏడాది ఎకరానికి 39 బస్తాల దిగుబడి వచ్చింది.

– అరసాడ నారాయణరావు, రైతు, మెట్టవలస

### ధాన్యానికి డిమాండ్



నాకు రెండు ఎకరాల పొలం ఉంది. మూడు సంవత్సరాలుగా ప్రకృతి సాగు పద్ధతిలో వరి పంట సాగు చేస్తున్నాను. ఎకరానికి 37 బస్తాల దిగుబడి వచ్చింది. ఇందులో 20బస్తాలను తినడానికి వినియోగించుకుంటున్నాను. చాలామంది ప్రకృతి సాగు పద్ధతిలో సాగు చేసిన ధాన్యం కొనుగోలు చేయడానికి ఇష్టపడుతున్నారు.

– పి.కన్నంనాయుడు, బొబ్బిలి

## క్లుప్తంగా

### అలరించిన సినీ సంగీత విభావరి



ఘంటసాల ఆపాత మధురాలను ఆలపిస్తున్న గాయనీగాయకులు

విజయనగరం టౌన్: ఘంటసాల స్మారక కళా పీఠం ఆధ్వర్యంలో స్థానిక గురజాడ కళాభారతి ఆడిటోరియంలో ఆదివారం రాత్రి నిర్వహించిన సినీసంగీత విభావరి ఆద్యంతం ఆహూతులను అలరించింది. కళాపీఠం వ్యవస్థాపకుడు ఎం.భీష్మారావు సారథ్యంలో సాయి, పవన్‌ల సంగీత నిర్వహణలో ఘంటసాల ఆపాత మధురాలను గాయనీ,గాయకులు అద్భుతంగా ఆలపించారు. కార్యక్రమంలో కళాపీఠం ప్రతినిధులు ధవళ సర్వేశ్వరరావు, గ్రంధి విష్ణు మూర్తి, వైవీ.సత్యన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

### దుకాణాలు రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేసుకోవాలి

పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లాలో గల అన్ని దుకాణాలు, సంస్థలు రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేయించుకోవాలని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎస్.సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో కోరారు. ఏపీ కార్మిక కమిషనర్, విజయవాడ ఆదేశాల మేరకు దుకాణాలు, సంస్థల చట్టం–1988 సెక్షన్ 3 ప్రకారం రిజిస్ట్రేషన్, సెక్షన్ 4 ప్రకారం రెన్యువల్‌ను ఈనెల 29లోగా విధిగా చేయించుకోవాలని స్పష్టం చేశారు. అలా చేయకపోతే సంబంధిత యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.

### పొలిటికల్ సైన్స్ బోధకులకు ఆహ్వానం

గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న పొలిటికల్ సైన్స్ సెబ్జక్టును గెస్ట్ ఫ్యాకల్టీ విధానంలో బోధించేందుకు అర్హులైన అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీవరం ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈమేరకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 8వ తేదీలోగా దరఖాస్తులను తమ కళాశాలకు అందజేయాలని పేర్కొన్నారు. అంతేకాకుండా ఈనెల 9వ తేదీన ఉదయం 11 గంటలకు నిర్వహించే డెమో తరగతులకు హాజరు కావాలని, పీహెచ్‌డీ నెట్‌సెట్ గల వారికి ప్రాధాన్యం ఉంటుందని తెలియజేశారు.

### సమస్యలు పరిష్కరించేంతవరకు నిరసన

నెల్లిమర్ల: మిమ్స్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరసన కొనసాగిస్తామని మిమ్స్ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు టీవీ రమణ స్పష్టం చేశారు. ఈ మేరకు మిమ్స్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న నిరసన కార్యక్రమం ఆదివారం 4వ రోజు కొనసాగింది. మిమ్స్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన శిబిరం నుంచి మూడు లాంతర్ల వరకు ర్యాలీ చేపట్టి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కిల్లంపల్లి రామారావు, ఎం.నారాయణరావు, వి.అప్పలనాయుడు, కె.కాము నాయుడు, టి.రామకృష్ణ, ఎం.నాగభూషణం, కె.నాగేశ్వరరావు, జి.వరలక్ష్మి, వి.భవాని, బి.బంగారు నాయుడు, మిమ్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.

### 10, 11 తేదీల్లో హిందీ పరీక్షలు

రాజాం: దక్షిణభారత హిందీ ప్రచారసభ పరీక్షలు ఈ నెల 10, 11 తేదీల్లో జరగనున్నాయని హిందీ ప్రచారక్ కె.మధుసూదనరావు తెలిపారు. ఈ నెల 10న ప్రవేశిక, విశారద, ప్రవీణ పరీక్షలు ఉంటాయని, 11న పరిచయ్, ప్రాథమిక, మధ్యమ, రాష్ట్ర, ప్రవేశిక, విశారద, ప్రవీణ పరీక్షలు ఉంటాయని వెల్లడించారు. ఈ పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్లు వచ్చాయని, హిందీ ప్రచారక్‌ల నుంచి వాటిని తీసుకోవాలని కోరారు. మిగిలిన వివరాలకు ఫోన్ 99499 17365 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

### శతాధిక వృద్ధురాలికి పుట్టిన రోజు వేడుక



కుటుంబ సభ్యుల మధ్య పుట్టినరోజు జరుపుకుంటున్న నారాయణమ్మ

శృంగవరపుకోట: మండలంలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలికి కుటుంబసభ్యులు ఆదివారం సన్మానం చేశారు. గ్రామానికి చెందిన బొజ్జ నారాయణమ్మ 100వ పుట్టిన రోజు సందర్భంగా కుటుంబ సభ్యులు సుమారు 50 మంది ఆమె పుట్టిన రోజు వేడకను ఘనంగా నిర్వహించారు.

### చికెన్

బ్రాయిలర్

| లైవ్ | డ్రెస్డ్ | స్కిన్‌లెస్ |
|---|---|---|
| ₹117 | ₹204 | ₹214 |

# కనికరమాత కరుణ కోసం..!

- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- ముగిసిన నవదిన ప్రార్థనలు
- కోలాహలంగా సాగిన యాత్ర



శిలువపై వున్న ఏసుక్రీస్తు వద్ద దీపాలను వెలిగిస్తున్న భక్తులు



కొండడాబాలు కొండపైన విశాఖ అతిమేత్రాణులు మల్లవరపు ప్రకాశ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రార్థనలు

కొత్తవలస: మండలంలోని కొండడాబాలు వద్ద ఉన్న వ్యాకులమాత యాత్ర మహోత్సవం ఆదివారం భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న ఈ ఆలయానికి 133 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర ఉంది. ఏటా ఫిబ్రవరి మొదటి ఆదివారం నిర్వహించే ఈ యాత్రకు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌తో పాటు ఒడిశా, కేరళ, కర్ణాటక, తమిళ నాడు, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలనుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఈ చర్చిలో 1914వ సంవత్సరంలో ఫారిస్ నుంచి తీసుకొచ్చి ప్రతిష్ఠించిన వ్యాకులమాత ప్రతిమను కులమతాలకు అతీతంగా ఆరాధించడం ఇక్కడి ప్రత్యేకత.



మేరీమాతను పూలతో అలంకరించి ప్రత్యేక పల్లకీలో ఊరేగింపుగా తీసుకొస్తున్న భక్తులు

**ముగిసిన నవదిన ప్రార్థనలు**

ఆహ్లాదకరమైన వాతావరణం, ప్రకృతి సోయగాల నడుమ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న కొండపై గడిచిన తొమ్మిది రోజులుగా ఫాదర్ గొంగాడ రాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవదిన ప్రార్థనలు శనివారం రాత్రి ముగిశాయి. అనంతరం కనికర మాతను ప్రత్యేక పల్లకిలో ఉంచి క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో ఊరేగించారు. విశాఖపట్నంలోని జ్ఞానాపురం అతిమేత్రాణులు డాక్టర్ మల్లవరపు ప్రకాశ్ ఆధ్వర్యంలో పలువురు విచారణకర్తలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

**పటిష్టమైన బందోబస్తు**

యాత్రకు వేలాదిమంది తరలి రావడంతో పర్యవేక్షణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు సంభవించకుండా సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఐదుగురు సీఐలు, 18 మంది ఎస్సైలు, 235 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే భక్తుల రాకపోకలకు గాను సింహాచలం, మద్దిలపాలెం ఆర్‌టీసీ డిపోల నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులను నిర్వహించారు.మొత్తంగా యాత్ర ప్రశాంతంగా ముగిసింది.

## 11న వెటరన్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు పోటీలు

- ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపిక
- ఎమ్మెల్సీ, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘురాజు

విజయనగరం: జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11న జిల్లా స్థాయి వెటరన్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలతో పాటు రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపికలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్సీ, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇందుకూరి రఘురాజు తెలిపారు. ఈ మేరకు ఆదివారం విజయనగరం జిల్లా కేంద్రంలో గల జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఇండోర్ స్టేడియంలో అసోసియేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ 35 సంవత్సరాల నుంచి 75 సంవత్సరాల మధ్య వయస్సు గల స్త్రీ, పురుషులకు ఈనెల 11న జిల్లా స్థాయి వెటరన్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 9 కేటగిరీల్లో నిర్వహించే ఎంపిక పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈనెల 16 నుంచి రాజమండ్రి వేదికగా జరగబోయే రాష్ట్రస్థాయి వెటరన్స్ బ్యాడ్మింటన్ చాపియన్‌షిప్ పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. అర్హత, ఆసక్తి గల క్రీడాకారులు ఎంపిక పోటీల్లో పాల్గొనేందుకు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు విజయనగరం -నున్న సురేష్, ఫోన్ 9440585553, ఎస్.కోట-పి.శ్రీరాములు, 7989199534, బొబ్బిలి-అపర్ణ బాబా, 7981111705, సాలూరు-సూర్య బహదూర్ థాపా, 9494594356, కొత్తవలస-వై.గణేష్, 9030185690, చీపురుపల్లి-పీసీ.స్వరూప్, 9885830520 నంబర్లను సంప్రదించాలని సూచించారు. సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎంకేబీ.శ్రీను, ప్రధాన కార్యదర్శి వై.కుసుంబచ్చన్, సహాయ కార్యదర్శి నున్న సురేష్, మీడియా ఇన్‌చార్జి ఎస్.మల్లికార్జునరావు, కోశాధికారి ఎం.అశోక్ కుమార్, కార్యవర్గ సభ్యులు అపర్ణ బాబా, వీడీ గిరి, సూర్య బహదూర్ థాపా, ఎల్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీయూడబ్ల్యూజే నూతన డైరీ24 ఆవిష్కరణ



ఏపీయూడబ్ల్యూజే నూతన డైరీ–24ను ఆవిష్కరిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ

- జర్నలిస్టుల సమస్యలపై మంత్రి బొత్స సానుకూల స్పందన

విజయనగరం అర్బన్: జర్నలిస్టుల సమస్యలపై మంత్రి బొత్స సత్యనారాయణ సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు ఆదివారం ఆయనను జర్నలిస్టు సంఘాల నాయకులు కలిసి జర్నలిస్టుల సమస్యలను వివరించారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి అవసరమైన వెబ్‌సైట్‌ను మరోసారి తెరవాలని కోరారు. దీనికి మంత్రి బొత్స స్పందిస్తూ అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో జర్నలిస్టులకు సంబంధించిన వినతులను పెడతానని హామీ ఇచ్చారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే జిల్లా నూతన కమిటీ రూపొందించిన డైరీ–2024ను మంత్రి బొత్స సత్యనారాయణ ఆవిష్కరించారు. ఆయనను కలిసిన వారిలో జర్నలిస్టు సంఘం రాష్ట్రకార్యవర్గసభ్యుడు వీశివప్రసాద్, జిల్లా అధ్యక్షుడు అల్లు సూరిబాబు, సీనియర్ జర్నలిస్టులు ఎలిశెట్టి సురేష్‌కుమార్, రాధాకృష్ణ, వైఎస్‌పంతులు, వేదుల సత్యనారాయణ, భరద్వజ చక్రవర్తి ఉన్నారు.

## పరీక్షల భయం పోగొట్టేందుకు కౌన్సెలింగ్ కీలకం

విజయనగరం అర్బన్: పరీక్షలపై భయం పోగొట్టేందుకు విద్యార్థులకు మనోవైజ్ఞానిక కౌన్సెలింగ్ అవసరమని డీఈఓ బి.లింగేశ్వరరెడ్డి అన్నారు. పదోతరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో వచ్చే ఒత్తిడిని అధిగమించేందుకు సైకాలజిస్ట్ డాక్టర్ ఏవీరాజశేఖర్ రచించిన మనోవైజ్ఞానిక కౌన్సెలింగ్ మెటీరియల్‌ను ఆయన ఆదివారం ఆవిష్కరించారు. మొదటి మెటీరియల్‌ను డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ నల్ల తిరుపతినాయుడుకి అందజేశారు. పదిపరీక్షల్లో శతశాతం మార్కులు సాధించగల సామర్థ్యాన్ని విద్యార్థులకు అందించే సూచనలను ఈ మెటీరియల్‌లో పొందుపరిచానని ఈ సందర్భంగా రచయిత రాజశేఖర్ తెలిపారు.



మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న డీఈఓ లింగేశ్వరరెడ్డి

# టార్గెట్ శతశాతం



బూశాయవలస కేజీబీవీలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న టీచర్

- కేజీబీవీల్లో 'పంచతంత్ర' ప్రణాళిక
- ఉత్తమఫలితాలకు నగదు పురస్కారాలు
- సబ్జెక్టుల వారీగా మెరుగైన శిక్షణ

రామభద్రపురం: కేజీబీవీల్లో పదోతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థినులు ఉత్తమఫలితాలు సాధించే దిశగా విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. విద్యార్థినులు వందశాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో పంచతంత్ర ప్రణాళికను ప్రభుత్వం రూపొందించింది.ఈ సారి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులకు రూ.5 వేలు, నూరు శాతం ఫలితాలు సాధించిన విద్యాలయాలకు రూ.50 వేల నగదు బహుమతి అందించేందుకు సమగ్రశిక్ష ఉన్న ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకుని ఉత్తర్వులు జారీచేశారు. జిల్లాలో 26 కేజీబీవీలు ఉండగా వాటిలో గతేడాది పదో తరగతిలో 1036 మందికి గాను 783 మంది ఉత్తీర్ణులయ్యారు. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 670 మందికి 331 మంది, రెండో సంవత్సరంలో 764 మందికి 457 మంది ఉత్తీర్ణులయ్యారు. అయితే ఈ ఏడాది పదో తరగతిలో 1023 మంది, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 820, రెండో సంవత్సరం 670 మంది విద్యార్థినులు చదువుతున్నారు. గతేడాది ఫలితాలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఈ ఏడాది నూటికి నూరుశాతం ఉత్తీర్ణులయ్యేలా ప్రణాళికలు తయారుచేశారు. దీనిలో బాగంగా ప్రతి టీచర్‌కు ఆరు నుంచి ఏడుగురు విద్యార్థినులను అడాప్ట్ చేసి వ్యక్తిగత పర్యవేక్షణ తో పాటు మెరుగైన విద్యాబోధన చేసేలా ఎస్ఎస్ఏ చర్యలు తీసుకుంది. ఉపాధ్యాయుల కొరత ఉన్న విద్యాలయాల్లో గెస్ట్ ఫ్యాకల్టీని నియమించింది. ప్రతి సబ్జెక్టు రివిజన్ చేయడంతో పాటు అత్యంత ప్రాముఖ్యమైన ప్రశ్నలపై ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి పాఠ్యాంశాలపై పట్టు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ప్రత్యేకంగా స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. శిక్షణలో విద్యార్థుల ప్రతిభపై ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేస్తూ పరీక్షలపై భయాన్ని పోగొడుతున్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా టైమ్‌టేబుల్ రూపొందించి మరీ సబ్జెక్టుల వారీగా ఉదయం, మధ్యాహ్నం మెరుగైన బోధన, శిక్షణ అందిస్తున్నారు. విద్యాయాల్లో ప్రిన్సిపాల్స్ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించగా డీఈవోలు, ప్రాజెక్టు కోఆర్డినేటర్లు, జీసీడీవోలు, ఎంఈవోలు తదితర ఉన్నతాధికారులు పర్యవేక్షణ ముమ్మరం చేశారు.



స్టడీ అవర్‌లో శ్రద్ధగా చదువుతున్న ఇంటర్‌మీడిమట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు

**ఉత్తమ ఫలితాలకు పురస్కారం**



ఈ ఏడాది నూటికి నూరు శాతం ఫలితాలు సాధించేందుకు పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాం. అన్ని సబ్జెక్టులను కవర్ చేస్తూ రోజువారీ స్టడీ ప్రణాళిక, టైమ్‌టేబుల్ ఇచ్చాం. వెనుకబడిన విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. ఈసారి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులు, విద్యాలయాలకు ప్రభుత్వం పురస్కారాలు ఇస్తుంది.

బి.లింగేశ్వర రెడ్డి,
ఎస్ఎస్ఏ జిల్లా కో ఆర్డినేటర్ విజయనగరం

# మన్యంలో పర్యాటకుల సందడి



బోటు షికారు చేస్తున్న పర్యాటకులు



స్కై సైక్లింగ్ చేస్తున్న పర్యాటకులు



హ్యాంగింగ్ బ్రిడ్జిపై నడుస్తున్న పర్యాటకులు

సీతంపేట: పార్వతీపురం మన్యం జిల్లాలోని సీతంపేట మన్యంలో పర్యాటకులు ఆదివారం సందడి చేశారు. మెట్టుగూడ జలపాతంతో పాటు పలు పర్యాటక ప్రదేశాలు సందర్శించారు. అలాగే స్థానిక జల విహార్‌లో బోటుషికారుతో పాటు అడ్వెంచర్ పార్కులో పలు సాహస క్రీడల్లో పాల్గొన్నారు. షూటింగ్, బంజీట్రంపోలిన్, క్లైంబింగ్, హ్యాంగింగ్ బ్రిడ్జి వంటివాటిపై నడిచి ఆనందించారు.

# బెధర గొడుతున్న నాటుకోడి

- బాగా పెరిగన ధర
- కిలో రూ.800 పైబడి అమ్మకాలు
- గ్రామీణ ప్రాంతాల్లో కోళ్ల లభ్యం
- కిలో కోడి ధర రూ.600 పైబడి
- గుడ్డు ధర కూడా అంతే



ఓ గ్రామంలో పెంపకందారు వద్ద నాటుకోళ్లు

రాజాం: సాధారణంగా దసరా, సంక్రాంతి పండగకు నాటు కోడి ధర పెరుగుతుంటుంది. ఈ ఏడాది సంక్రాంతికి నెల రోజులు ముందునుంచే దాని ధర పెరుగుతూ వస్తుంది. నాటు కోడికి ప్రస్తుతం బాగా డిమాండ్ ఉండడంతో గ్రామీణ ప్రాంతాల్లో వాటి పెంపకం అధికమైంది.

**కరోనా లాక్ డౌన్ నుంచి..**

కరోనా లాక్‌డౌన్ ఏర్పడిన నాటి నుంచి నాటుకోడి మాంసం , గుడ్లుపై ప్రజలు దృష్టిసారించారు. వ్యాధినిరోధక శక్తి అధికంగా ఉంటే కరోనా రాదని నిపుణులు తెలియజేయడంతో పాటు మాంసం, గుడ్లు, చేపలు తీసుకోవాలని సూచించారు. దీంతో ప్రజలంతా నాటుకోడి మాంసం, గుడ్లు, గొర్రె మాంసంపై పడ్డారు. గొర్రె మాంసం గతంలో కిలో రూ. 700లు ఉండగా ఇప్పుడు రూ.900 నుంచి రూ.1000 మధ్య పలుకుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి చోట వారానికి ఒకరోజు గొర్రె మాంసం విక్రయాలు ప్రారంభమయ్యాయి. ఇదే కోవలో నాటుకోడికి కూడా డిమాండ్ పెరిగింది. గతంలో కిలో మాంసం పడే నాటు కోడి ధర రూ.500 ఉండేది. ఇప్పుడు ఆ ధర రూ.600కు చేరింది. చికెన్‌సెంటర్ల వద్ద నాటు కోడి మాంసం రూ. 800కు విక్రయిస్తున్నారు. నాటు కోడి గుడ్లకు కూడా మంచి డిమాండ్ ఉంది. నాటు కోడి గుడ్లు ఇప్పుడు ఎక్కడా సాధారణంగా లభించడం లేదు. ఒక గుడ్డు ధర రూ.10 పలుకుతుంది. దీంతో గ్రామాల్లో నాటుకోళ్లు పెంచేవారి సంఖ్య పెరిగింది. నాటుకోళ్లు కూడా నాలుగు నుంచి ఆరు నెలల వ్యవధిలో పెరుగుదలకు వచ్చి విక్రయాలకు అనువుగా మారుతుంటాయి. నాటుకోడి పెంచడం ద్వారా పల్లె ప్రాంతాల్లో ఆదాయ వనరులు పుష్కలంగా కొంతమంది రైతులకు కలిసివస్తున్నాయి.

**కల్తీ మాంసం విక్రయాలు**

పట్టణ ప్రాంతాల్లో పలు చికెన్ సెంటర్ల వద్ద బ్రాయిలర్‌తో పాటు నాటుకోడి మాంసం విక్రయాల బోర్డులు దర్శనమిస్తున్నాయి. కిలో నాటుకోడి మాంసం రూ. 600 నుంచి రూ. 800లకు విక్రయిస్తున్నాయి. ఈ మాంసంలో బ్రాయిలర్ కోడి మాంసం కలిపేయడం, మరికొన్ని చోట్ల క్రాస్ నాటుకోడి మాంసం కలిపేయడం చేస్తున్నారు. దీంతో నాటుకోడి మాంసం కల్తీకి కూడా గురవుతోంది. ఆ కల్తీ బారి నుంచి తప్పించుకునేందుకు నాటుకోడి మాంసం కావాలనుకునేవారు ఇప్పుడు పల్లెబాట పడుతున్నారు. అక్కడ కోళ్లు కొనుగోలు చేస్తున్నారు.

**పెరటికోళ్ల గుడ్లతో ఉపాధి**

నాటుకోడి డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని పెరటికోళ్ల పెంపకానికి మహిళలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. గడిచిన నాలుగేళ్లలో జిల్లాలో 25 వేల మందికి పెరటికోళ్ల యూనిట్లు పంపిణీచేసింది. ఈ యూనిట్‌లో ఎనిమిది పెట్టలతో పాటు రెండు పుంజులు ఉంటాయి. ఈ కోళ్లు ఆరు నెలల పాటు గుడ్లు పెడుతూనే ఉంటాయి. వాటిని విక్రయిస్తున్న మహిళలకు ఆర్థిక చేయూత కూడా లభిస్తోంది.